

# నవభూమి

## తెలంగాణ

అనుబంధం

23 మార్చి ,2025 ఆదివారం పేజిలు:5

www.epaper.navabhoomi.in


# కౌశిక్‌పై సీతక్క గుస్సా

- తమ్ముడూ నీ లైఫ్ స్టైల్ వేరు..నా లైఫ్ స్టైల్ వేరు..
- పాడి కౌషిక్ రెడ్డిపై మంత్రి సీతక్క సెటైర్లు
- నేను తిరిగినట్లు ములుగు నియోజకవర్గంలో తిరుగుతావా.. ప్రజలకు అందుబాటులో ఉన్నదెవరు



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** అసెంబ్లీ వేదికగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌషిక్ రెడ్డిపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. 'తమ్ముడూ నీ లైఫ్ స్టైల్ వేరు..నా లైఫ్ స్టైల్ వేరు' అని సీతక్క చెప్పారు. ములుగు నియోజకవర్గంలో తాను తిరిగినట్లు నువ్వు తిరగలేవు అని చెప్పారు. ప్రజలకు ఎవరు ఎక్కువ అందుబాటులో ఉంటారో తేల్చుకుందామని సవాల్ విసిరారు. సన్నవడ్లకు బోనస్ ఇవ్వడం లేదన్న కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క ఖండించారు.

**వరి వేస్తే ఉరి అనలేదా..**

హైదరాబాద్‌లో తిరిగే వాళ్లకు రైతులకు బోనస్ వస్తుందో లేదో తెలుస్తుందా అని ప్రశ్నించారు. రైతులతో సంబంధం లేకుండా హైదరాబాద్‌లో బీఆర్ఎస్ నేతలు తిరుగుతున్నట్లు ఉందని విమర్శించారు. బోనస్ ఇస్తామని చెప్పి రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం బోగస్ చేసిందని ఆరోపించారు. వరి వేస్తే ఉరి అన్నది మాజీ సీఎం కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం సన్నవడ్లకు రూ.1200 కోట్లు బోనస్ ఇచ్చిందని గుర్తుచేశారు. ఇంకా ఎవరికన్నా రాకపోతే అవి కూడా ఇస్తామని స్పష్టం చేశారు. రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నామని ప్రకటించారు. భూమి లేని వాళ్లకే కూలీ భరోసా ఇస్తున్నామని చెప్పారు. కొంత భూమి ఉన్న కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలనే అంశం పరిశీలనలో ఉందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

**నేను ఉండేది అక్కడే..**

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు తమ ఇంటికి రావాలని మంత్రి సీతక్క ఆహ్వానం పలికారు. ప్రభుత్వం వసతి కల్పించిన క్వార్టర్స్‌లోనే తాను నివసిస్తున్నానని స్పష్టం చేశారు. వైఎస్ భవనంలో ఉండటం తాను అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అది వైఎస్ హయాంలో నిర్మించిన భవనమేనని చెప్పారు. ఆ భవనంలోనే తాను ఉంటున్నానని అన్నారు. బీఆర్ఎస్ నేతల్లాగా ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన కోటల్లో తాను నివసించడం లేదని తేల్చి చెప్పారు. తమ ఇంటికి వస్తే అన్ని విషయాలు తెలుస్తాయని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అందరిని భోజనానికి ఆహ్వానిస్తున్నానని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడూ ఆహ్వానించలేదని చెప్పారు. నాది నిరాడంబర జీవితమని ఉద్ఘాటించారు. తన కుమారుడు కూడా హన్మకొండలోనే ఉంటారని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

**యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : మంత్రి సీతక్క**

యువత తమ ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. సైదాబాద్ జైలు గార్డెన్ ఆవరణలోని తెలంగాణ జువైనల్ వెల్ఫేర్ కరెక్షనల్ సర్వీసెస్ వెల్ఫేర్ ఆఫ్ స్ట్రీట్ చిల్డ్రన్స్ డిపార్ట్‌మెంట్ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయం పైఅంతస్తులో తెలంగాణ డిపార్ట్‌మెంట్ ఫర్ ఉమెన్ చిల్డ్రన్ డిజేబుల్ అండ్ సీనియర్ సిటిజన్స్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అవసరాల బాలలకు తెలంగాణ డ్రగ్ డి అడిక్షన్ సెంటర్‌ను శనివారం ఆమె ముఖ్య అతిథి హాజరై ప్రారంభించారు. దీఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో మొదటి సరిగా జువైనల్‌లో డి అడిక్షన్ సెంటర్ ప్రారంభించామని తెలిపారు

# కేసీఆర్ రాజకీయాల నుంచి తప్పుకో



- బీఆర్ఎస్ నేతలకు ధరణితో దోచుకుతినడం తప్పా ఏమి తెలవదు
- మాజీ మంత్రి కేటీఆర్ తండ్రి చాటు కొడుకు..
- మాజీ మంత్రి హరీష్‌రావు మామ చాటు అల్లుడు
- వాళ్లు కనీసం డిప్యూటీ లీడర్లు కూడా కాదన్న మంత్రి
- మంత్రి కోమటిరెడ్డి షాకింగ్ కామెంట్స్

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** బీఆర్ఎస్ నేతలకు ధరణితో దోచుకుతినడం తప్పా ఏమి తెలవదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు. శనివారం అసెంబ్లీ మీడియా పాయిట్‌లో బీఆర్ఎస్ నేతలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ తండ్రి చాటు కొడుకు.. మాజీ మంత్రి హరీష్‌రావు మామ చాటు అల్లుడని ఎద్దేవా చేశారు. వాళ్లు కనీసం డిప్యూటీ లీడర్లు కూడా కాదని విమర్శించారు. వాళ్లతో తాము ఏం మాట్లాడతామని దెప్పిపొడిచారు. మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అప్పుడు డమ్మీ మంత్రిగా ఉండే వారని విమర్శించారు. ఆయనను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కనీసం గుర్తు కూడా పట్టారని అన్నారు. ప్రశాంత్ రెడ్డి మెంటల్ పట్టినట్లుగా మాట్లాడుతున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు.

ఉప్పల్, నారపల్లి ఫ్లై ఓవర్ పనులు గడ్కరీతో మాట్లాడి తాను చేపిస్తున్నానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ నేతలకు అబద్దాలతో బతకడం బాగా అలవాటైందని ఎద్దేవా చేశారు. త్వరలో ఉస్మానియా హాస్పిటల్‌కు టెండర్లు పిలుస్తామని ప్రకటించారు. బీఆర్ఎస్ నేతలకు మెంటల్.. మైండ్ పనిచేయడం లేదని విమర్శలు చేశారు. బీఆర్ఎస్ నేతలను ఎర్రగడ్డ హాస్పిటల్‌కు పంపించాలని ఎద్దేవా చేశారు. పదేళ్లలో మాజీ సీఎం కేసీఆర్ చెప్పిన అబద్ధాలకు అసలు శిక్షలే సరిపోవని చెప్పారు. కేసీఆర్ పదిలక్షల అబద్ధాలు ఆడారని విమర్శించారు. కేసీఆర్ మీద సభా హక్కుల ఉల్లంఘన నోటీస్ ఇవ్వాలని అన్నారు. దళితుడిని సీఎం చేయకపోతే తల తీసుకుంటానని ఆయన అన్నారని గుర్తుచేశారు. కేసీఆర్‌ను తలతీసి ఇవ్వమని అడగాలని అన్నారు. లేదంటే రాజకీయాల నుంచి తప్పుకోమని చెప్పాలన్నారు. బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీలో అర్థంలేని ప్రశ్నలు వేస్తున్నారని విమర్శించారు. సభలో హరీష్‌రావు వేసిన ప్రశ్నే తప్పు అని చెప్పారు. ఏడేళ్ల నుంచి నారపల్లి బ్రిడ్జ్ కట్టలేక పోయిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు తనపై మాట్లాడటం విడ్డూరంగా ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శలు చేశారు.

# అర కిలో బంగారం ఎత్తుకెళ్లిన కేటుగాడు



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఘరానా మోసం వెలుగు చూసింది. ఇద్దరు వ్యాపారుల దృష్టి మరల్చిన కేటుగాడు ఏకంగా అర కిలో బంగారం(500 18 వేల అమెరికన్ (యూఎస్) డాలర్లు ఎత్తుకెళ్లాడు. బాధితులిద్దరూ లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించగా.. ఘటనపై కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

హైదరాబాద్ నార్సింగి ప్రాంతానికి చెందిన చంద్రశేఖర్ ఆన్ లైన్‌లో గోల్డ్ బిజినెస్ వ్యాపారం చేస్తుంటారు. నల్లగండ్లకు చెందిన రఫీ మనీ ఎక్స్ఛేంజ్ వ్యాపారం చేస్తుంటారు. అయితే వారిద్దరికీ స్టీఫెన్ అనే పేరుతో ఓ వ్యక్తి శుక్రవారం ఫోన్ చేశాడు. బంగారం, అమెరికన్ డాలర్లు కొంటానని చెప్పాడు. గచ్చిబౌలి సెంట్రో మాల్‌లో కలుద్దామని వారిని అక్కడికి రప్పించాడు. బాధితులను మాల్ లోపల ఓ రూమ్‌కి తీసుకెళ్లాడు కేటుగాడు. అనంతరం వారి నుంచి గోల్డ్ బిస్కట్లు, డాలర్లు తీసుకున్నాడు. వారిద్దరినీ అక్కడే ఉండమని, తాను వెళ్లి ఒక్క నిమిషంలో నగదు తెస్తానని చెప్పాడు. స్టీఫెన్ మాటలు నమ్మిన బాధితులిద్దరూ అక్కడే కూర్చుండిపోయారు. ఎంతకీ రాకపోవడంతో మాల్ మొత్తం వెతికారు. అయినా స్టీఫెన్ జాడ మాత్రం తెలియలేదు. దీంతో మోసపోయామని గుర్తించిన చంద్రశేఖర్ రఫీ. గచ్చిబౌలి పోలీసులను ఆశ్రయించారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు బాధితులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి స్టీఫెన్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అయితే నిందితుడి వివరాలను పోలీసులు ఆరా తీస్తున్నారు. సీసీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా అతను ఎవరనే విషయాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. స్టీఫెన్ పాత నేరస్థుడా లేదా కొత్తగా మోసాలు మొదలుపెట్టాడా? అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు

# అధ్యక్షుడి రేసులో లేను

- తేల్చిచెప్పేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడి ఎంపిక త్వరలోనే జరుగనుంది. ఈ పదవి కోసం పార్టీలోని ఆశావాహులు ఎదురుచూస్తున్న పరిస్థితి. ఆ పదవి తమకే రావాలని పలువురు సీనియర్ నేతలు కోరుకుంటున్నారు. ఇదిలా ఉండగా... తెలంగాణ రాష్ట్ర నూతన బీజేపీ అధ్యక్షుడిగా బండి సంజయ్ అంటూ గత కొద్దిరోజులుగా ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ క్రమంలో బీజేపీ అధ్యక్షుడి పదవిపై వస్తున్న వార్తలకు కేంద్రమంత్రి ఫుల్‌స్టాప్ పెట్టేశారు. 'నేను రాష్ట్ర అధ్యక్ష రేసులో లేను, నాకే రావాలని కోరుకోవడం లేదు' అని తేల్చి చెప్పేశారు. అలాగే సోషల్ మీడియా, మీడియాలో వచ్చే పేర్లపై, ప్రచారం చేసుకునే నేతలపై అధిష్టానం సీరియస్‌గా ఉందని కేంద్రమంత్రి వెల్లడించారు.

బండి సంజయ్ ఇంకా మాట్లాడుతూ.. డీలిమిటేషన్‌పై చెన్నైలో తమిళనాడు సీఎం స్టాలిన్ అధ్యక్షతన జరుగుతున్న దక్షిణాది రాష్ట్రాల సమావేశంపై స్పందించారు. స్టాలిన్ మీటింగ్‌లో ఉన్నది అందరూ దొంగలే అంటూ కామెంట్స్ చేశారు. లిక్కర్ స్కామ్, ల్యాండ్ స్కామ్ ముఠాలు మీటింగ్ పెట్టుకున్నాయని దుయ్యబట్టారు. మీటింగ్‌లో పాల్గొన్న పార్టీలకు అవినీతి చరిత్ర ఉందన్నారు. కేసీఆర్ కుటుంబానికి నోటీస్ ఎందుకు ఇవ్వవు రేవంత్ అని ప్రశ్నించారు. డీలిమిటేషన్ ప్రక్రియ ప్రారంభమే కాలేదని తెలిపారు. తమిళనాడులో డీఎంకే వెయ్యి కోట్ల లిక్కర్ స్కామ్ చేసిందని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో రైతులకు పంట నష్ట పరిహారం ఇవ్వలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఏర్పడి 15 నెలలు అయినా రైతులను పట్టించుకోవడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

మరోవైపు రాజాసింగ్ కూడా తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడికి సంబంధించి సంచలన వ్యాఖ్యలు చేశారు. అసలు నూతన అధ్యక్షుడిని ఎవరు నియమిస్తారని ప్రశ్నించారు. స్టేట్ కమిటీ నియమిస్తే మాత్రం ఆ అధ్యక్షుడు రబ్బరు స్టాంప్ అంటూ కామెంట్స్ చేశారు. గతంలో ఉన్న అధ్యక్షులు తమ గ్రూప్‌లను ఏర్పాటు చేసుకోవడం వల్లే తెలంగాణలో పార్టీకి నష్టం కలిగిందన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలను హ్యాండ్ ఫ్రీగా వదిలేస్తే తెలంగాణలో బీజేపీ రావడం ఖాయమని ఎమ్మెల్యే రాజాసింగ్ స్పష్టం చేశారు.

# నిరుపేదలకు రంజాన్ కానుకలు పంపిణీ

**గత పది సంవత్సరాలుగా సయ్యద్ ఇక్బాల్ అహ్మద్ వెయ్యి మంది లబ్ధిదారులకు పంపిణీ**



**వికారాబాద్ మార్చి 22 నవభూమి ప్రతినిధి-** రంజాన్ మాసంలో ఎవరు నిరుపేదలు ఆకలితో అలమట్టినిచకుండా ఉండడానికి రంజాన్ మాసం పురస్కరించుకొని వికారాబాద్ నియోజకవర్గంలోని నిరుపేద ప్రజలకు 1000 నుండి 1500 మందికి రంజాన్ కానుకలు అందించారు శనివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని శివారెడ్డి పేట వార్డులో ఆయన నిరుపేదలకు ఆహార ధాన్యాలు డ్రై ఫ్రూట్స్ మంచి నూనె ఉప్పు పప్పు చక్కెర వంటి 16 రకాల వస్తువులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా నేనొక్కడినే రంజాన్ పండుగ ప్రశాంతంగా జరుపుకుంటే బావుండదని భావించి తన వంతు సహాయంగా గత పది సంవత్సరాల నుండి ఈ సత్సంగం కొనసాగుతుందన్నారు నిరుపేద ప్రజల దీవెనలు ఆశీర్వాదాలు నన్ను ఇంతటి వాడిని చేశారని వచ్చే సంవత్సరం కూడా నిరుపేదల దీవెనలతో మరీ ఎక్కువ మందికి ఇచ్చే ప్రయత్నం చేస్తానని ఆయన తెలిపారు పేదవాడు రంజాన్ పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని అల్లాను ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో జమీర్ హుస్సేన్ జావేద్ హుస్సేన్ సయ్యద్ అహ్మద్ సయ్యద్ అరహాన్ సయ్యద్ ఇక్బాల్ అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో రంజాన్ ఇట్లు పంపిణి కార్యక్రమం జరిగింది

# అఖిల భారత యాదవ సంఘం ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఎన్నిక



**పరిగి,మార్చి 22 ( నవభూమి )** అఖిల భారత యాదవ సంఘం ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా దోమ మండలం అధ్యక్షులుగా నరసింహ యాదవ్, అధ్యక్షతన బడెంపల్లిలో యాదవ గ్రామం కమిటీ ఎన్నుకోవడం జరిగింది.ఈ కమిటీలో అధ్యక్షులు అంజి యాదవ్ ఉపాధ్యాక్షులు రాజు యాదవ్,ప్రధాన కార్యదర్శి ఆనంద్ యాదవ్, కార్యదర్శి మల్కయ్య యాదవ్ కొశాదికారి,శ్రీనివాస్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ కుల పెద్దలు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాలను తనిఖీలు చేపట్టిన సిఐ



**రామకృష్ణాపూర్- నవభూమి-** పట్టణంలోని స్థానిక అల్ఫోన్సా, తవక్కల్ పాఠశాలల పరీక్షా కేంద్రాలను శనివారం మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి తనిఖీలు చేపట్టారు.పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడం జరిగిందని సిఐ తెలిపారు.ఈ తనిఖీల్లో పట్టణ ఎస్ఐ జి.రాజశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు

# అసెంబ్లీలో బీసీ కులాలకు 42 % రిజర్వేషన్‌కు చట్టం ఆమోదించినందుకు కృతజ్ఞతలు

- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కి అసెంబ్లీలో బీసీ కులాలకు 42 % రిజర్వేషన్‌కి చట్టం చేసి బిల్లు ఏకగ్రీవంగా ఆమోదించినందుకు కృతజ్ఞతలు
- జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్



**వికారాబాద్ మార్చి 22 నవభూమి ప్రతినిధి-** వెనకబడిన తారగతులకు 42% రిజర్వేషన్ కల్పించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది ఈ చరిత్రక గట్టం బిర్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ ఉగ్గు మల్లయ్య యాదవ్ పేర్కొన్నారు శనివారం ఆయన మాట్లాడుతూ ఈ నేల 17 నా తెలంగాణ అసెంబ్లీలో ఆమోదం పొందింది తెలంగాణ లో నీ వెనుక బడిన తరగతులు సెద్యూలు కులాల తెగలకు విద్యా సమస్తాల్లో సీట్లు రాష్ట్ర సర్వీస్ లో నియమకాలు గ్రామీణ పట్టణ స్థానిక సమస్తల రిజర్వేషన్లు 2025 బిల్లులో రెండింటిని ఆమోదించారు మార్చి 17 బీసీ చరిత్రాత్మక దినస్థావంగా చెప్పవచ్చును స్వతంత్ర భారతదేశంలో ఏ పాలకులు చేయని సాహసం మన తెలంగాణ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి చేసారు బ్రిటీష్ పాలనలో 1931 లో చేసిన కులగణన 2025 వరకు మల్లి కులగనన జరగలేదు అనగరిన వర్గాలు కోల్పోయిన హక్కులను మా ఆది నాయకుడు రాహుల్ గాంధీ భరత్ జోడో యాత్రలో లెవనేత్యడు శాస్త్రియాంగ కులగణనను రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా చేసింది 2024 నవంబర్ 6 నుంచి 8 వరకు తెలంగాణ లో నీ ప్రతి ఇంటికి స్టిక్కరింగ్ చేసింది నవంబరు 9న ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పిన సామగిక అర్థిక ఉపాధి విద్యా రాజకీయ కుల సర్వే ను గవర్నర్ ప్రారంబించారు సర్వే పూర్తికి 50 రోజుల సమయం పట్టింది1,15,71,457 కుటుంబాలు జాబితా చేస్తే 1,12,15,134, కుటుంబాలు పాల్గొన్నాయి 3,56,323 కుటుంబాలు సర్వే కు దురంగా ఉన్నాయి 3,54,77,554 మంది ఉంటే బీసీ లు 1,64,09,179 46.25% ఎస్సీలు 61,84,31917.43% లు 37,76,588, 10.08% మొనార్టీ ఓసి లు 8,80,424 2.48% 47,21,11 ‘ 513.31 ఓసి లు బీసీ లు కె టాగిరి వారిగా ఏ నుండి డి వరకు కలిపి 1,99,85,76756.33% ఉన్నారు లు మొయినార్టీ లు కలిసి 56,01,53915.78% మంది ఉన్నారు .. 2014 లో కెసిఆర్ సమగ్ర కులగణన లెక్కలు 1 రోజులో తుత్ మంత్రంగా చెప్పినారు వాటికి చెట్టాబద్దత శాస్త్రీయంగా జరగలేదన్నదీ వాస్తవం స్థానిక సమస్త ల్లో 42% రిజర్వేషన్ థో పాతు విద్యా .ఉద్యోగ .ఉపాధి రాజకీయ అవకాశాలు కల్పించాలని లక్ష్యం తో సీఎం రేవంత్ రెడ్డి గరు చెప్పిన కులగనన మాత్రమే శాస్త్రియం అయినది కావున మా వికారాబాద్ జిల్లా బీసీ కులాల తరుపునమన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కి మరియు మన నాయకుడు పేదల పెన్నిది బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి మన ప్రియతమ నాయకుడు తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు

# సర్వమత సామరస్యానికి తెలంగాణ ప్రతీక

- దోమ మాజీ జడ్పీటీసీ కొప్పుల నాగిరెడ్డి
- బీఆర్ఎస్ నాయకులు షఫీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు




**పరిగి,మార్చి 22 ( నవభూమి)** దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు షఫీ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు దోమ మాజీ జడ్పీటీసీ కొప్పుల నాగిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ నాగిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో మాత విద్వేషాలకు తావులేకుండా హిందూ,ముస్లింలు కలిసిమెలిసి ఉంటున్నారని, తెలంగాణ రాష్ట్రం సర్వమత సామరస్యానికి ప్రతీకగా నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ప్రభుత్వం అన్ని మతాల పండుగలను నిర్వహించే గొప్ప సంస్కృతిని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకొచ్చారని కొనియాడారు. కులమతాలకు అతీతంగా గ్రామాల్లో రంజాన్ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన బీఆర్ఎస్ నాయకులు షఫీ నీ మాజీ జడ్పీటీసీ నాగిరెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చేర్మేన్ ప్రభాకర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపి మల్లేశం,మాజీ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు కె. రాజిరెడ్డి,పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ గౌడ్,హనుమంతు నాయక్, మాజీ ఎంపిటిసిలు రాములు,నావజ్ రెడ్డి,బొంపల్లి గ్రామ ముస్లిం పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు

# కారుణ్య నియామకాల ఉత్తర్వుల అందజేత



**రామగిరి మార్చి 22 నవభూమి:** రామగుండం-3 ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన, మృతి చెందిన ఉద్యోగులకు సంబంధించిన 15 మందికి కారుణ్య నియామక ఉద్యోగాల ఉత్తర్వులను శనివారం జి.ఎం. కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివినప్పటికీ సింగరేణి సంస్థలో ఉద్యోగానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్ ఉద్యోగంలో చేరుతున్నారని, అయితే ఆ స్థాయికి తగ్గట్టుగా పని చేస్తూ, అధికారులు, సూపర్ వైజర్ల ఆదేశాలను పాటిస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, భద్రతతో విధులు నిర్వహించాలని కోరారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని, చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని, సీనియర్ ఉద్యోగుల దగ్గర పని నేర్చుకొని, కలిసి కట్టుగా పనిచేస్తూ భవిష్యత్తులో పదోన్నతులు పొందుతూ, కుటుంబంతో పాటు సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డి.పి.ఎం. గుర్రం శ్రీహరి, సీనియర్ అసిస్టెంట్ శిరీష, తదితరులు పాల్గొన్నారు

# నూతన సిసి రోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శివకుమార్ రెడ్డి



**పరిగి,మార్చి 22 (నవభూమి)-** దోమ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ మెయిన్ గేట్ నుండి హాస్టల్ వరకు 10 లక్షల రూపాయలతో నూతన సిసి రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాలిస్ శివ కుమార్ రెడ్డి ప్రారంభించారు. కస్తూరిబా గాంధీ ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ వర్షాకాలంలో విద్యార్థులకు ఆటలాడుకోవడానికి బురద మయంగా ఉండేదని రోడ్డుమీద రాకపోకలకు ఇబ్బంది కరంగా ఉండేది అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ జాకటి వెంకటయ్య,ఇంద్రమ్మ కమిటీ మెంబర్స్ వెంకట్ రాములు, మల్లేష్ యాదవ్,దోమ మండల యూత్ ఉపాధ్యక్షులు షాహిద్,నవీన్ కుమార్ రెడ్డి, బాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అమలు చేసినందుకు చిత్రపటాలకు పాలాభిషేకం



**పరిగి,మార్చి 22 (నవభూమి)** గండీడ్ మండల కేంద్రంలో ఎస్సి వర్గీకరణ చట్టం అమలు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ చిత్ర పటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ముప్పై ఏండ్ల నుండి ఉద్యమం చేయడం సుప్రీంకోర్టు తీర్పు ఇయ్యడం వలన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం షమీ అక్తర్ కమిషన్ వేసి ప్రజల నుంచి వినతులు తీసుకొని ఎటువంటి న్యాయ చిక్కులు రాకుండా వర్గీకరణ అమలు చేశారు. వర్గీకరణ అమలు అయినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు దళిత సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జితేందర్ రెడ్డి,టీపీసీసీ కార్యదర్శి నరసింహారావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాగరి శ్రీనివాసరెడ్డి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కప్లాపూర్ ఆశన్న స్థానిక ఎంపీటీసీ చిట్లపల్లి బాలయ్య ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య సొసైటీ డైరెక్టర్ బాలస్వామి గుముడాల చెన్నప్ప, పులిందర్ రెడ్డి, కుందేటి కిష్టన్న, వివేకానంద్, కొండాపూర్ దస్తయ్య, లక్ష్మారెడ్డి, కయ్య ఆనంతయ్య, రాంరెడ్డి, మల్కయ్య, కొండాపూర్ చెన్నప్ప, హస్నాబాద్ వెంకటయ్య, జిన్నారం ఖజప్ప, మహేందర్, లోకేష్, కొప్పుల రాములు, బ్యాండ్ శ్రీనివాస్, వేపురి వెంకటయ్య,కేశవులు తదితరులు పాల్గొన్నారు

## సెహగల్ ఫౌండేషన్ కోకోకోలా ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# ప్రపంచ నీటి దినోత్సవ కార్యక్రమం

**చేగుంట మార్చ్ 23 నవభూమి-** ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా, నీటి సంరక్షణ, సుస్థిర నీటి నిర్వహణ మరియు అందరికీ పరిశుభ్రమైన సురక్షితమైన నీటిని అందించాల్సిన ఆవశ్యకత గురించి అవగాహన కల్పించడానికి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం రాంపూర్ గ్రామం పంచాయితీ కార్యాలయం వద్ద జరిగింది విశిష్ట అధికారులు తో పాటు రైతులు మరియు పాఠశాల విద్యార్థుల నుండి ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీమతి కల్యాణి స్ఫూర్తిదాయకమైన ప్రసంగంతో కార్యక్రమం ప్రారంభమైంది, వ్యవసాయంలో నీరు కీలక పాత్ర పోషిస్తుంది మరియు నీటి స్థిరత్వాన్ని నిర్ధారించడంలో రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లను నొక్కిచెప్పారు. ఆమె ప్రసంగం సమర్థవంతమైన నీటి వినియోగం మరియు మెరుగైన నీటి నిర్వహణకు దోహదపడే వినూత్న వ్యవసాయ పద్ధతులను అవలంబించాల్సిన అవసరాన్ని హైలైట్ చేసింది. సెహగల్ ఫౌండేషన్ నీటి నిర్వహణ ఇంజనీర్ శ్రీ మల్లికార్జున్ , వర్షపు నీటి సంరక్షణ మరియు స్థిరమైన నీటిపారుదల వ్యవస్థలతో సహా సమర్థవంతమైన నీటి నిర్వహణ పద్ధతుల యొక్క ప్రాముఖ్యత గురించి సుదీర్ఘంగా మాట్లాడారు. రైతులు నీటి పొదుపు సాంకేతికతలను అమలు చేయాలని నీటి వృధాను నిరోధించే పద్ధతులను అవలంబించాలని, వ్యవసాయం పర్యావరణం రెండింటికీ దీర్ఘకాలిక ప్రయోజనాలను నిర్ధారించాలని ఆయన కోరారు. హైస్కూల్ ఉపాధ్యాయులు విజయందర్ రెడ్డి గారు సంధ్యా రాణి గారు యువ తరానికి నీటి సంరక్షణ ప్రాముఖ్యతను పంచుకున్నారు. నీటి వినియోగంపై మరింత శ్రద్ధ వహించడానికి మరియు వారి కమ్యూనిటీలలో అవగాహనను వ్యాప్తి చేయడంలో చురుకైన పాత్ర పోషించడానికి వారిని ప్రోత్సహించారు గ్రామపంచాయతీ మాజీ ప్రెసిడెంట్ భాస్కర్, స్థానిక స్థాయిలో నీటి లభ్యత మరియు నాణ్యతను మెరుగుపరచడానికి కమ్యూనిటీ ఆధారిత కార్యక్రమాల గురించి తన అనుభవాలను పంచుకున్నారు. నీటి వనరులను స్థిరంగా నిర్వహించడంలో స్థానిక పాలన పౌరుల మధ్య సహకార ప్రయత్నాల ప్రాముఖ్యతను ఆయన ప్రసంగించారు. ట్యాంక్ యూజర్ గ్రూప్ ప్రెసిడెంట్ ట్యాంకుల వంటి నీటి వనరుల నిర్వహణ మరియు నీటి సరఫరా నిర్వహణలో స్థానిక సంఘాల కీలక పాత్ర గురించి చర్చించారు. సమిష్టి చర్య వల్ల నీటి వనరులను మరింత సమర్థవంతంగా నిర్వహించడం, సమాజంలోని ప్రతి ఒక్కరికి ప్రయోజనం చేకూర్చడం మన బాధ్యత అని తెలియజేశారు సెహగల్ ఫౌండేషన్ సిబ్బంది సాయి కిషోర్ మరియు ఆదిలక్ష్మి చంద్రకాంత్, గ్రామ రైతులు మరియు పాఠశాల విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు, చర్చలలో నిమగ్నమై, ఆలోచనలను పంచుకున్నారు వారి దైనందిన జీవితంలో నిజమైన మార్పును కలిగించే నీటి సంరక్షణ పద్ధతుల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం నీటి సంరక్షణ పట్ల మరింత అవగాహన చర్యను పెంపొందించడంలో విజయవంతమైంది ఈ కార్యక్రమం తమ తమ రంగాలు, గృహాలు మరియు కమ్యూనిటీలలో సుస్థిరమైన పద్ధతులను అవలంబించాలని పాల్గొన్న వారందరి సామూహిక ప్రతిజ్ఞతో ముగిసింది.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు

# ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు

**■ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బార్**



**వీపనగండ్ల మార్చి 23 నవభూమి-** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ శాసనసభలో ప్రవేశపెట్టిన బట్టి బడ్జెట్ ప్రాధాన్యత రంగాలను విస్మరించిందని, కేంద్రంలో ఉన్న భాజపా, రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాల అమలు చేయడానికి బడ్జెట్‌లలో ఎలాంటి నిధులను కేటాయించలేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బార్ విమర్శించారు. శనివారం బొల్లారం గ్రామంలో ఎం కృష్ణయ్య నివాసంలో మండల కమిటీ సమావేశం ఎం కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,, పెరుగుతున్న ధరలకనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో అంకెలు కేటాయించారే తప్పా, కేటాయించిన అంకెలు ప్రజల అవసరాలకనుగుణంగా లేవన్నారు. బడ్జెట్‌లో ఆధాయ వ్యయాల మధ్య చాలా తేడాలున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యంత ప్రాధాన్యత రంగాల్కైన విద్యా, వైద్యం, వ్యవసాయ, సంక్షేమ, సాగునీటి, గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధిలకు కేటాయించిన బడ్జెట్ కేటాయింపులు తక్కువగా ఉన్నాయని, మీరు అధికారంలోకి రావడానికి చేసిన వాగ్ధానాల అమలుకు కనీసం రెండింతలు బడ్జెట్ పెంచితే తప్పా చాలదు అని అన్నారు. బడ్జెట్‌లో మిగిలిన రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహాలక్ష్మి పథకం, కొత్త అసరా పించన్లు, వ్యవసాయ కార్మికులకు ఆత్మీయ భరోసాను ఎప్పటి నుండి అమలు చేస్తారో స్పష్టంగా చెప్పలేదని అన్నారు. అలాగే

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీబడ్జెట్‌లు, కోతలు, ప్రజలపై భారాలు మోపుతూ పెట్టుబడిదారులకు, కోర్పోరేటు శక్తులను కొన్ని లక్షల కోట్ల నుండి రుణ విముక్తులను చేస్తున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం రైతులు పండించే పంటకుల కనీస మద్దతు ధరల చట్టం చేయడం లేదని, నిత్యావసర వస్తువుల ధరలను అరికట్టడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చెప్పలేదన్నారు. గ్రామీణ కూలీలను ఆదుకోవడానికి ఇజియస్‌లో పనిదినాల పెంపు, కనీస కూలీ పెంపు ప్రస్తావన లేదన్నారు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి బడ్జెట్‌లో ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో చెప్పలేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యంచేసి క్రమంగా అమ్మడానికి వేగం పెంచుతున్నారని చెప్పారు. ప్రజలను సమస్యల నుండి ప్రక్కదారి పట్టించడానికి కేంద్ర ప్రభుత్వం డిలిమిటేషన్, హింది బాషను ప్రజలపై రుద్దుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రం నుండి ఎన్నికైనా భాజపా ఎంపీలు, కేంద్ర మంత్రులు రాష్ట్ర పునర్విభజన చట్టంలో పేర్కొన్న బిల్లులను మంజూరు చేయడంలో, రాష్ట్రమునకు రావలిసిన నిధులను విడుదల చేయించడంలో ఎలాంటి కృషి చేయడం లేదన్నారు. సాగునీరు లేక వరి పంటలు ఎండిపోతున్నాయి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించాలని వారు తెలిపారు, భూములు కోల్పోతున్నా నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ద్వారా పరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. భాజపా, కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేసే వరకు ప్రజలను కలుపుకోని సమరశీల ఉద్యమాలు చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి , మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణయ్య, మహబూబ్ బాషా, రవి ప్రసాద్, మండల నాయకులు బాలగౌడ్, వి కృష్ణయ్య, జక్కుల ఆశన్న, నక్క ఈశ్వర్, నిరంజన్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన రాయపర్తి మండల కాంగ్రెస్ నాయకులు

**రాయపర్తి మార్చి 22 (నవభూమి):** రాయపర్తి మండల కాంగ్రెస్ నాయకులు ఈరోజు తొర్రూర్ మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్ తండ్రి సుంచు రాములు గత కొద్ది రోజుల క్రితం ఆనారోగ్యంతో మరణించగా, ఈరోజు వారి చిత్రపటానికి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి,దశదినకర్మ సంస్కరణ సభలో పాల్గొన్న. తొర్రూర్ బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హామ్య నాయక్ మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మండల పార్టీ ఉపాధ్యక్షులు భూక్యా సమ్మయ్య వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి పాలకుర్తి సోమనాథ ఆలయ డైరెక్టర్%ు% మండల సీనియర్ నాయకులు పెండ్లి మహేందర్ రెడ్డి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు లిబొమ్మెర కళ్యాణ్ గౌడ్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య మండల పార్టీ నాయకులు మాందాటి సుదర్శన్ రెడ్డి యువజన నాయకులు సత్తూరి నాగరాజు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు



## సత్ప్రవర్తనతో మెలగాలి



**రామకృష్ణాపూర్-నవభూమి-** పట్టణ పోలీస్ స్టేషన్ లో మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి శనివారం రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ చేసి సత్ప్రవర్తన తో మెలగాలని సూచించారు.లా అండ్ ఆర్డర్ ఇష్యులు చేయకూడదని, ఎటువంటి భూ సెటిల్మెంట్లు, పంచాయతీలు చేయకూడదని హెచ్చరించారు. భవిష్యత్ లోఎటువంటి క్రైమ్ లో ఇన్వాల్వ్ అవ్వద్దని ఇన్వాల్వ్ అయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఎవరైతే సత్ప్రవర్తన తోకలిగి ఉంటారో వారి సీట్లు తొలగించబడతాయని తెలిపారు.ఈ కౌన్సెలింగ్ లో సిఐ తో పాటు పట్టణ ఎస్ఐ రాజశేఖర్ ఉన్నారు.

## 5వ గోమాత కల్యాణ మహోత్సవానికి రావాలని హర్యానా గవర్నర్ దత్తాత్రేయకు ఆహ్వానం

### శ్రీశ్రీశ్రీ అంబాత్రేయ క్షేత్రం పీఠాధిపతి డాక్టర్ ఆదిత్య పరా శ్రీ గురువు,మీసాల రామన్న





**వీపనగండ్ల మార్చి 23 నవభూమి-** వచ్చేనెల 4వ తేదీన బిజ్వారం గ్రామం, ఊట్కూరు మండలం, నారాయణపేట జిల్లాలో శ్రీశ్రీశ్రీ అంబాత్రేయ క్షేత్రం పీఠాధిపతి డాక్టర్ ఆదిత్య పరా శ్రీ గురువు ఆధ్వర్యంలో 5వ గోమాత కళ్యాణ మహోత్సవాలు నిర్వహిస్తున్నామని, డాక్టర్ ఆదిత్య పరా శ్రీ గురువు తెలిపారు. శనివారం రోజున రామ్ నగర్ లోని, హైదరాబాద్ స్థానికులు, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ను వారి నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక ఇచ్చి, గోమాత కల్యాణానికి హాజరుకావాలని, డాక్టర్ ఆదిత్య పరా శ్రీ స్వామి ఆహ్వాన పత్రికను అందించారు. ఈ కార్యక్రమంలో స్వామీజీ వెంట మీసాల రామన్న, జె.గోవింద్ రాజు, డి.కురుమయ్య, కురుమూర్తి, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎర్రబెల్లి దయాకర్ రావు

**రాయపర్తి మార్చి 22 (నవభూమి ):** రాయపర్తి మండల కేంద్రంలో కాసరబోయిన సాయమ్మ , కాస్రబోయిన కొమురయ్య ఇటీవల మరణించగా, ఈ రోజు వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన.రాష్ట్ర మాజీ మంత్రిపాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు ,యూత్ సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు



## ఐటీ మంత్రి శ్రీధర్ బాబు చిత్ర పటానికి గ్రామస్తులు క్షీరాభిషేకం



**రామగిరి మార్చి 22 నవభూమి:** రామగిరి మండలం లోని కల్వచర్ల గ్రామపంచాయతీ పరిధిలోని కుర్మపల్లి, గొల్లపల్లి, ఎస్సీ కాలనీ వాసులు స్వచ్ఛంధంగా ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధరాబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. గత ఎన్నికల్లో గ్రామస్తులకు రోడ్డు వేపిస్తానంటూ ఇచ్చిన మాటను తూచ తప్పకుండా రోడ్డు పనులు ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు కు కృతజ్ఞతలు తెలుపుతూ శనివారం రాత్రి గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గ్రామంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కుర్మపల్లి, గొల్లపల్లి, ఎస్సీ కాలనీకి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## అకాల వర్షాలతో నోటికి వచ్చిన పంట నేలమట్టం



**చేగుంట మార్చ్ 23 నవభూమి-** మెదక్ జిల్లా చేగుంట మండలం లోని పలు గ్రామాలలో శుక్రవారం కురిసిన అకాల వర్షానికి మొక్కజొన్న రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు నోటికి వచ్చిన పంట నేలకొరిగి పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు అదేవిధంగా కూరగాయలు పెట్టుకున్న రైతులకు అకాల వర్షాలతో తీవ్ర నష్టం జరిగి ందని తెలిపారు శుక్రవారం సాయంత్రం వర్షం కురవడం వల్ల చేగుంట పట్టణంలో మార్కెట్లో భారీగా నీరు చేరుకొని వ్యాపారస్తులకు తీవ్ర నష్టం చేరింది చేగుంట పట్టణంలో కొన్ని కా రణాలు నీరు రావడంతో కూరగాయలు నీటిలో కొట్టుకుపోయాయి

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



**చేగుంట మార్చు 23 నవభూమి-** చేగుంట మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 60,000 చెక్ పంపిణీలి కార్యక్రమం చేగుంట మండలం లిరెడ్డిపల్లి గ్రామంలో లి లి చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలోలి లిమంద సురేష్ . సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను వారి తండ్రి మందసత్యం కు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో చేగుంట మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ ఉపాధ్యక్షులు బోయిని శ్రీకాంత్ రెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు చిన్నాశెన్న నర్సింహ ఉపాధ్యక్షులు తిగుళ్ల రాజు ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాగరాజు మరియు జ్ఞానేశ్వర్ సీనియర్ నాయకులు ఆంజనేయులు,శ్రీనివాస్ గౌడ్, మహేష్, ఎండి నసీరుద్దీన్ శంభుని నారాయణ మంద రాజులు చాకలి పాండు గంట్యాల శ్రీనివాస్ తాళ్లపల్లి ప్రవీణ్, చౌదరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## బేగంపేటలో నీటి మోటారును అందజేసిన దాసరి శివ





**రామగిరి మార్చి 22 నవభూమి:** రామగిరి మండలం బేగంపేట గ్రామంలో మోటారు చెడిపోయి ఊదరి వాడ, హనుమాన్ దేవాలయం సమీపంలోని వాడల్లో నీటి సరఫరా నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని వాడ ప్రజలు దాసరి శివ దృష్టికి తీసుకు వెళ్లడంతో స్పందించిన దాసరి శివ వాడ ప్రజలకు నూతన మోటారు ని కొనుగోలు చేసి నీటి సరఫరా ని పునరుద్ధరించారు. హర్షం వ్యక్తం చేసిన వాడ ప్రజలు ఈ సందర్భంగా దాసరి శివను సన్మానించారు. మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలతో మోటారును అందజేసినట్లు దాసరి శివ తెలిపారు

## మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

### ఐఎన్టియుసి పిట్ సెక్రటరీ ఆధ్వర్యంలో కార్యక్రమం



**రామగిరి మార్చి 22 నవభూమి:** ఐఎన్టియుసి పిట్ సెక్రటరీ రామిండ్ల మనోహర్ ఆధ్వర్యంలో మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది, రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం, అసెంబ్లీలో బీసీ బిల్లు, ఎస్ సి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి, ఐటీ మినిస్టర్ శ్రీధర్ బాబు కి, మరియు ఇతర మంత్రిత్వ బృందానికి పాలాభిషేకం చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్జీ-3 ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటరమణ, ఓసీపీ-2 మేనేజర్ రామారావు, అడిషనల్ మేనేజర్ సంపత్, మహేష్, అధికారుల సంఘం ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, బేస్ వర్క్ షాప్ పిట్ సెక్రటరీ కె ఎన్. చారి, జిఎం కమిటీ మెంబర్ సందెల కుమార్, రెసిడెన్షియల్ కమిటీ మెంబర్స్, బత్తుల రమేష్ హెడ్ ఓవర్ మెన్, బుద్దె సదానందం, సేఫ్టీ కమిటీ మెంబర్ మండల రమేష్, డంపర్ మెయింటెనెన్స్ ఇంచార్జ్ వెంకన్న యాదవ్, సతీష్, బండ సమ్మయ్య, ఐఎన్టీయూసీ కార్యకర్తలు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## జిఎస్ఎస్ స్వచ్ఛంద సంస్థ వితరణతో బోర్లుపర్పాటు

**ఎర్రుపాలెం, నవభూమి, మార్చి 22 :** మండలపరిధిలోని మీనవోలుగ్రామంలో ఖమ్మం పట్టణానికి చెందిన జిఎస్ఎస్ స్వచ్ఛంద సంస్థ వితరణతో ఏర్పాటు చేసిన బోరింగ్ పంపులను శనివారం స్థానిక ఎస్సై వెంకటేష్ గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై వెంకటేష్ హాజరయ్యారు. ప్రజలునీటిని వృధాచేయకుండా జాగ్రత్తగా వాడుకోవాలని సూచించారు.ప్రతి నీటి బొట్టు ఎంతో విలువైనదని అన్నారు.ఎస్సీ కాలనీలో ఒక బోరు,బీసీ కాలనీలో ఒక బోరు ఏర్పాటుచేసిన జిఎస్ఎస్ స్వచ్ఛంద సంస్థ సభ్యులను అభినందించారు



# మల్కాజిగ్గిరి నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి





**కంటోన్మెంట్ ,నవభూమి ప్రతినిధి, మార్చ్ 22 :** మల్కాజ్గిరి నియోజకవర్గ పరిధిలోని అల్వాల్, మల్కాజ్గిరి ప్రాంత పెండింగులో ఉన్న అభివృద్ధి పనుల పై ప్రతి ఒక్కరు కృషి చేయాలని మల్కాజ్గిరి శాసనసభ్యులు మరి రాజశేఖర్ రెడ్డి చెప్పారు .శనివారం బోయిన్పల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో అల్వాల్ మల్కాజ్గిరి కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు కార్యకర్తలతో సమీక్ష సమావేశంలో ముఖమైన అంశాలను చర్చించారు. విద్యుత్ కనెక్షన్లను సింగిల్ ఫేస్ నుండి త్రీ ఫేస్ కు మార్చడం అవసరమైన చోట ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయుటకు కృషి చేయాలని .ముందుగా ఎక్కడెక్కడ అవసరం ఉందో సర్వే చేసి దానిద్వారా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రాజశేఖర్ రెడ్డి నాయకులతో చెప్పారు. వీటితోపాటు రాబోయే వర్షాకాలం అత్యవసరమైన ప్రాంతాల్లో బాక్స్ డ్రైన్ నిర్మించుటకు కూడా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చెప్పారు. ప్రధానంగా ఈ వేసవి కాలంలో మంచినీటి సరఫరాలో జాప్యం లేకుండా సరఫరా చేసే విధంగా ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షించి నీటి కొడత రాకుండా చూడాలని కోరారు. కాలనీలో బస్తీలు ప్రధాన రహదారుల్లో , కొత్త రోడ్లు, డ్రైనేజీల అవసరాన్ని గుర్తించి ప్రతిపాధించాలని నాయకులకు సూచించాను.

# వేద పాఠశాల సందర్శించిన ఎంపీ ఈటల రాజేందర్





**అల్వాల్ , నవభూమి ప్రతినిధి, మార్చ్ 22 :** జొన్న బండ గ్రీన్ ల్యాండ్ ఎన్క్లేవ్ లో నీ వేద పాఠశాలను సందర్శించిన ఈటల రాజేందర్ శనివారం మచ్చ బొల్లారం డివిజన్ పర్యటనలో భాగంగా ఆయన ముందుగా మచ్చ బొల్లారం హిందూ స్మశాన వాటిక డంపింగ్ యార్డ్ , మరియు ఎం.హెచ్.ఆర్ కాలనీ లలో పర్యటించిన తర్వాత జొన్న బండిలో నిర్వహిస్తున్న వేద పాఠశాల సందర్శించార వేద పాఠశాల నిర్వహణ తీరు వసతులు అడిగి తెలుసుకున్నారు కార్యక్రమంలో నిర్వాహకులు రాఘవ శర్మ విద్యార్థులు పాల్గొన్నారు

# సెగల్ ఫౌండేషన్ కోకోల

## ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవ కార్యక్రమం

**చేగుంట మార్చి 23 నవభూమి-** ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా, నీటి సంరక్షణ, సుస్థిర నీటి నిర్వహణ మరియు అందరికీ పరిశుభ్రమైన మరియు సురక్షితమైన నీటిని అందించాల్సిన ఆవశ్యకత గురించి అవగాహన కల్పించడానికి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం రాంపూర్ గ్రామం పంచాయితీ కార్యాలయం వద్ద జరిగింది మరియు విశిష్ట అధికారులు తో పాటు రైతులు పాఠశాల విద్యార్థుల నుండి ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది.

వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీమతి కల్యాణి స్ఫూర్తిదాయకమైన ప్రసంగంతో కార్యక్రమం ప్రారంభమైంది, వ్యవసాయంలో నీరు కీలక పాత్ర పోషిస్తుంది మరియు నీటి స్థిరత్వాన్ని నిర్ధారించడంలో రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లను నొక్కిచెప్పారు. ఆమె ప్రసంగం సమర్థవంతమైన నీటి వినియోగం మరియు మెరుగైన నీటి నిర్వహణకు దోహదపడే వినూత్న వ్యవసాయ పద్ధతులను అవలంబించాల్సిన అవసరాన్ని హైలైట్ చేసింది.

సెహగల్ ఫౌండేషన్ నీటి నిర్వహణ ఇంజనీర్ శ్రీ మల్లికార్జున్ , వర్షపు నీటి సంరక్షణ మరియు స్థిరమైన నీటిపారుదల వ్యవస్థలతో సహా సమర్థవంతమైన నీటి నిర్వహణ పద్ధతుల యొక్క ప్రాముఖ్యత గురించి సుదీర్ఘంగా మాట్లాడారు. రైతులు నీటి పొదుపు సాంకేతికతలను అమలు చేయాలని మరియు నీటి వృధాను నిరోధించే పద్ధతులను అవలంబించాలని, వ్యవసాయం మరియు పర్యావరణం రెండింటికీ దీర్ఘకాలిక ప్రయోజనాలను నిర్ధారించాలని ఆయన కోరారు.

హైస్కూల్ ఉపాధ్యాయులు విజయందర్ రెడ్డి మరియు సంధ్యా రాణి యువ తరానికి నీటి సంరక్షణ ప్రాముఖ్యతను పంచుకున్నారు. నీటి వినియోగంపై మరింత శ్రద్ధ వహించడానికి మరియు వారి కమ్యూనిటీలలో అవగాహనను



వ్యాప్తి చేయడంలో చురుకైన పాత్ర పోషించడానికి వారిని ప్రోత్సహించారు గ్రామపంచాయతీ మాజీ ప్రెసిడెంట్ భాస్కర్, స్థానిక స్థాయిలో నీటి లభ్యత మరియు నాణ్యతను మెరుగుపరచడానికి కమ్యూనిటీ ఆధారిత కార్యక్రమాల గురించి తన అనుభవాలను పంచుకున్నారు. నీటి వనరులను స్థిరంగా నిర్వహించడంలో స్థానిక పాలన మరియు పౌరుల మధ్య సహకార ప్రయత్నాల ప్రాముఖ్యతను ఆయన ప్రసంగించారు.

ట్యాంక్ యూజర్ గ్రూప్ ప్రెసిడెంట్ ట్యాంకుల వంటి నీటి వనరుల నిర్వహణ మరియు నీటి సరఫరా నిర్వహణలో స్థానిక సంఘాల కీలక పాత్ర గురించి చర్చించారు. సమిష్టి చర్య వల్ల నీటి వనరులను మరింత సమర్ధవంతంగా నిర్వహించడం, సమాజంలోని ప్రతి ఒక్కరికి ప్రయోజనం చేకూర్చడం మన బాధ్యత అని తెలియజేశారు

సెహగల్ ఫౌండేషన్ సిబ్బంది సాయి కిషోర్ మరియు ఆదిలక్ష్మి చంద్రకాంత్, గ్రామ రైతులు మరియు పాఠశాల విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు, చర్చలలో నిమగ్నమై, ఆలోచనలను పంచుకున్నారు మరియు వారి దైనందిన జీవితంలో నిజమైన మార్పును కలిగించ

# పాలీమాటెక్ ఎలక్ట్రానిక్స్ భవిష్యత్ తరం

## సాఫైర్ 6జి ఆవిష్కరణలు

**ఖైరతాబాద్ మార్చి22 (నవభూమి ప్రతినిధి)-**పాలీమాటెక్ ఎలక్ట్రానిక్స్ భవిష్యత్ తరం సాఫైర్ 6జి ఆవిష్కరణలు ప్రారంభించిందిపాలీమాటెక్ ఎలక్ట్రానిక్స్ ప్రవేశపెట్టిన వినూత్నమైన సాఫైర్ ఇంగాట్లు, వాఫర్లు, 6జి టెలికాం డై దేశీయ ఉత్పత్తిని పెంచి, గ్లోబల్ పోటీ సామర్థ్యాన్ని బలోపేతం చేయనున్నాయిబి దేశీయ మొట్టమొదటి ఆప్టో-సెమీ కండక్టర్ కంపెనీ అయిన పాలీమాటెక్ ఎలక్ట్రానిక్స్ ఐఎస్పిఈసీ 2025 వేదికగా తన తాజా సెమీ కండక్టర్ ఆవిష్కరణలను ప్రకటించింది. లిగౌరవనీయ గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ భూపేంద్ర రజనీకాంత్ పటేల్, పొలిమేటెక్ ఎలక్ట్రానిక్స్ సీఈఓ మేనేజింగ్ డైరెక్టర్ ఈశ్వర రావు నందమ్, మరియు ఈసీఎం గ్రీన్‌టెక్ జనరల్ మేనేజర్ అనిస్ జౌయినిలి గారితో కలిసి అధికారికంగా ఉత్పత్తిని ఆవిష్కరించారు. పాలీమాటెక్ ఈ సందర్భంగా సాఫైర్ ఇంగాట్, సాఫైర్ వాఫర్, 6జి టెలికాం డై అనే విప్లవాత్మక సెమీ కండక్టర్ ఉత్పత్తులను ప్రవేశపెట్టింది. సాఫైర్ ఇంగాట్లు, వాఫర్లు సెమీ కండక్టర్ పరిశ్రమలో కీలకమైనవి, వాటి అసాధారణ మెకానికల్ బలము, థర్మల్ కండక్టివిటీ, ఎలక్ట్రికల్ ఇన్సులేషన్, ఆప్టికల్ పారదర్శకతకు ప్రసిద్ధం. ఇవి గెలియం నైట్రైడ్ . జి ఎ ఎన్) ఆధారిత ఎల్ఈడీ లలో, శక్తి పరికరాలు, లేజర్ డయోడ్లలో, అధిక డైఎలెక్ట్రిక్ స్ట్రెంత్ అవసరమైన మొబైల్ ఫోన్ ఆర్ఎఫ్ పరికరాలలో,అలాగే అధిక ఫ్రీక్వెన్సీ మైక్రోవేవ్సాంకేతికత లో ఉపయోగించ బడతాయి. అంతే కాకుండా, అత్యంత ప్రతికూల వాతావరణాల్లో పనిచేయగలిగే సామర్థ్యం ఉన్నందున మిలిటరీ స్పేస్ అప్లికేషన్లకు ఇవి అత్యంత అనువైనవి. 6జి టెలికాండై అత్యాధునిక హై-ఫ్రీక్వెన్సీ కమ్యూనికేషన్ కోసం రూపొందించబడింది. ఇది అల్ట్రా-ఫాస్ట్ డేటా ట్రాన్స్ఫర్, ఆధారిత నెట్‌వర్క్‌లు, విస్తృత ఐఒటీ కనెక్టివిటీకి సహాయ పడుతుంది. మిల్లీమీటర్-వేవ్ ( ఎం ఎం వేవ్టె రాహెర్ట్జ (. టి హెచ్ జడ్ ) స్పెక్ట్రమ్‌లలో అత్యాధునిక యాంటెనా వ్యవస్థలు, అధిక వేగ మోడ్యులేషన్, మరియు తక్కువ విద్యుత్ వినియోగ సామర్థ్యాన్ని అందిస్తుంది, తద్వారా తదుపరి తరం టెలికాం మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తుంది. ఈ పురోగమనం గురించి లిపాలీమాటెక్ ఎలక్ట్రానిక్స్ సీఈఓ ఎండీ ఈశ్వర రావు నందంలి మాట్లాడుతూ, “2032 నాటికి గ్లోబల్ సెమీ కండక్టర్ మార్కెట్ 1 ట్రిలియన్ డాలర్ ను దాటి 100 బిలియన్ డాలర్లను భారతదేశం మాత్రమే అందించగలదు. ఈ పరిణామంలో పాలీమాటెక్ కీలక పాత్ర పోషిస్తోంది. మా తాజా సాఫైర్ ఇంగాట్లు, వాఫర్లు, 6జి టెలికాం డై ఆవిష్కరణతో భారతదేశాన్ని సెమీ కండక్టర్ ప్రపంచంలో మరింత ముందుకు తీసుకెళ్తున్నాము. ఈ విప్లవాత్మక మార్గంలో, మా లక్ష్యం ఆవిష్కరణ, భాగస్వామ్యం, ప్రపంచ స్థాయి సెమీ కండక్టర్ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడం.”అని తెలిపారు. ఈసీఎం గ్రీన్ టెక్ జనరల్ మేనేజర్ అనిస్ జౌయినిలి మాట్లాడుతూ, “పాలీమాటెక్ ప్రవేశపెట్టిన ఈ సాఫైర్ ఇంగాట్లు, వాఫర్లు, 6జి టెలికాం డై భారతదేశపు సెమీ కండక్టర్ సామర్థ్యాలను పెంపొందించడానికి ఎంతో కీలకం. ఆధునిక తయారీ ప్యాకేజింగ్ టెక్నాలజీ ద్వారా భారతదేశాన్ని అత్యాధునిక సెమీ కండక్టర్ పరిష్కారాల్లో గ్లోబల్ ప్లేయర్‌గా మార్చేందుకు కృషి చేస్తున్నాం”అని అన్నారు. పాలీమాటెక్ ఇప్పటికే ఈసీఎం ఫ్రాన్స్ తో కలిసి జాయింట్ వెంచర్ ఏర్పాటు చేసి ఇన్గాట్ వాఫర్ తయారీ పై పనిచేస్తోంది. 2024లో భారతదేశ సెమీ కండక్టర్ మార్కెట్ 6.67 బిలియన్ డాలర్లుగా ఉండగా, 2032 నాటికి 14.09 బిలియన్ డాలర్లకు పెరగనుంది ఈ పెరుగుదల దృష్ట్యా దేశీయ ఉత్పత్తి అవసరం మరింత ఎక్కువగా ఉంది. ఆర్ డి, ఇన్నోవేషన్, వ్యూహాత్మక భాగస్వామ్యాల ద్వారా పాలీమాటెక్, భారతదేశాన్ని సెమీ కండక్టర్ ఉత్పత్తిలో ప్రపంచ నాయకుడిగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉంది

# మచ్చు బొల్లారం చెత్త డంపింగ్ యార్డ్

## సమస్య పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటాం

**అల్వాల్, నవభూమి ప్రతినిధి , మార్చ్ 22:** మచ్చ బొల్లారం స్మశాన వాటికలో ఉన్న చెత్త డంపింగ్ యార్డ్ తరలించే విషయంలో అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మల్కాజ్గిరి పార్లమెంట్ శాసనసభ్యులు ఈటల రాజేందర్ చెప్పారు . గత వారం రోజులుగా స్థానిక 30 కాలనీవాసులు చెత్త డంపింగ్ యార్డ్ ను తరలించాలని స్థానిక శాసనసభ్యులతో కలిసి చేస్తున్న ధర్నాను ఆయన గమనించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన సంఘటన స్థలాన్ని పరిశీలించారు .ముందుగా కాలనీవాసులతో చర్చించి అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెత్త డంపింగ్

■ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్

యార్డ్ తరలించే విషయంలో సాధ్యా అసాధ్యాలు అధికారులతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని అని చెప్పారు .గత వారం పది రోజులుగా అల్వాల్ ప్రాంతంలో చెత్త డంపింగ్ తరలింపు అంశం వివాదం మరియు చర్చిని అంశంగా మారింది. కాలనీవాసులుకాపాడుకుందాం కాపాడుకుందాం హిందూ స్మశాన వాటికను కాపాడుకుందాం అంటూ ఏడు రోజులుగా కొనసాగిస్తున్న 30 కాలనీల జేఏసీ వాసుల నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు.